ప్రజాశక్తి
ఆదివారం 4 జనవరి, 2026 8 పేజీలు
శ్రీకాకుళం

దరఖాస్తుల ఆహ్వానం

కవిటి: మండలంలోని రాజపురం ఎపి మోడల్ స్కూల్‌లో ఖాళీగా ఉన్న పిజిటి (కెమిస్ట్రీ), పిజిటి (కామర్స్) పోస్టుల భర్తీకి తాత్కాలిక నియామకం చేపట్టనున్నట్లు ప్రిన్సిపాల్ సిహెచ్.గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల అభ్యర్థులు జనవరి 5లోగా దరఖాస్తులు సమర్పించాలన్నారు. పూర్తి తాత్కాలిక ప్రాతిపదికన జరగబోయే ఈ ప్రక్రియలో ఎంపికైన వారికి ఒక్కో పిరియడ్‌కు రూ.250 చొప్పున నెలకు రూ.12 వేలు వేతనం చెల్లించనున్నట్లు పేర్కొన్నారు.

'మహా' ఉత్సాహంగా...

- నేడు విశాఖ ఆర్‌కె బీచ్‌లో సిఐటియు బహిరంగ సభ
- జిల్లా నుంచి వేలాది మంది కార్మికుల పయనం

విశాఖ వెళ్లేందుకు హడ్డుబంగి రైల్వే స్టేషన్‌కు చేరుకున్న కార్మికులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

విశాఖలో నిర్వహిస్తున్న సిఐటియు 18 అఖిల భారత మహాసభల సందర్భంగా ఆర్‌కె బీచ్‌లో ఈ నెల నాలుగో తేదీన (ఆదివారం) మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించనున్న ర్యాలీ, భారీ బహిరంగ సభకు జిల్లా నుంచి వేలాది మంది కార్మికులు ఉత్సాహంగా పయనమయ్యారు. జిల్లాలోని పలు పరిశ్రమల్లో పనిచేస్తున్న పారిశ్రామిక రంగ కార్మికులతో పాటు కార్మికులకు సంఘీభావంగా రైతులు, రైసు మిల్లు కార్మికులు, హమాలీలు, కళాసీలు, జీడి కార్మికులు, ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్నభోజన వంట కార్మికులు, ఉపాధి హామీ కూలీలు తదితర అన్ని రంగాలకు చెందిన కార్మికులు, చిరుద్యోగులు బయలు దేరేందుకు సిద్ధమవుతున్నారు. కొంతమంది సొంతంగా వాహనాలను ఏర్పాటు చేసుకుని బయలు దేరుతుండగా, మరికొందరు బస్సులు, రైళ్లలో వెళ్తున్నారు. సోంపేట, పలాస, మందస తదితర ప్రాంతాలకు చెందిన కార్మికులు బస్సుల్లో తరలివెళ్తున్నారు. పాతపట్నం, కొత్తూరు, టెక్కలి ప్రాంతానికి చెందిన కార్మికులు శనివారం

(మిగతా...2)

సైకిల్ తొక్కుతున్న కేంద్రమంత్రి, స్కూటీ నడుపుతున్న హోంమంత్రి

మత్తు పదార్థాలతో భవిష్యత్ నాశనం

రాష్ట్ర హోంమంత్రి అనిత

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మత్తు పదార్థాల వ్యసనంతో బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పాయకరావుపేట నుంచి చేపట్టిన అభ్యుదయం సైకిల్ యాత్ర శనివారం ఇచ్ఛాపురంలో ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా సురంగిరాజా క్రీడా మైదానంలో విశాఖ రేంజ్ పోలీశాఖ ఆధ్వర్యాన ఎస్‌పి కె.వి.మహేశ్వరరావు అధ్యక్షతన చేపట్టిన ముగింపు సభలో ఆమె పాల్గొని యువతను ఉద్దేశించి మాట్లాడారు. అభ్యుదయం సైకిల్ యాత్ర 53 రోజులు పాటు 13 వందల కిలో మీటర్ల దూరం వరకు చేపట్టామన్నారు. ప్రజల్లో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరదాల కోసం అలవాటు చేసుకుని తరువాత దానికి బానిససై జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు. గత ప్రభుత్వంలో గంజాయిను విచ్చలవిడిగా వదిలి వేయడంతో అనేక మంది లోకేష్ పాదయాత్రలో డ్రగ్స్ నిరోధానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే డ్రగ్స్ నిరోధానికి చర్యలు తీసుకుందన్నారు. ప్రధానంగా రాష్ట్రంలో గంజాయి సాగు నిరోధించామన్నారు. ఎన్‌డిపిఎస్ చట్టం చురించి చాలామందికి తెలియదని, ఈ కేసులో పట్టుబడితే 15 నుంచి 20 ఏళ్ల జైలు శిక్ష పడుతుందని అన్నారు. ఇప్పటికే 95 మందికి జైలు శిక్ష పడిందన్నారు. ఒడిశా నుంచి ఆంధ్రాలోకి గంజాయితో

(మిగతా...2)

కెజిబివిల్లో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

- 11వరకు దరఖాస్తుల గడువు
- సమగ్ర శిక్షా అభియాన్ ఎపిసి వేణుగోపాలరావు

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

జిల్లాలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 55 బోధన, బోధనేతర పోస్టులను అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు సమగ్ర శిక్షా అభియాన్ ఎపిసి పి.వేణుగోపాలరావు ఒక ప్రకటనలో తెలిపారు. 2026 సంవత్సరానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఇందులో జిల్లాస్థాయి పరిధిలోకి వచ్చే వృత్తి విద్యా బోధకులు, కంప్యూటర్ అధ్యాపకులు, ఆరోగ్య కార్యకర్తలు, వార్డెన్లు, పార్ట్‌టైం

(మిగతా...2)

కాంతమ్మ మృతదేహం

గోడ కూలి మహిళ మృతి

ప్రజాశక్తి- మందస

మండలంలోని బేతాళపురలో శనివారం మట్టి గోడ కూలి బచ్చల కాంతమ్మ (32) అక్కడికక్కడే మృతి చెందగా, కీలు కనకమ్మ గాయపడింది. పోలీసుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాంతమ్మ, కనకమ్మ రోజు వారి కూలి పనులు చేస్తుంది. కాంతమ్మ భర్త కూలి పనుల కోసం వలస వెళ్లాడు. ఇందులో భాగంగా ఓ ఇల్లు నిర్మాణ పనిలో వీరు నిమగ్నమై ఉంది. పని ప్రదేశంలో పక్కన ఉన్న మరో మట్టి గోడ ఒక్కసారి కూలిపోయింది. దీంతో గోడ కింద కాంతమ్మ ఉండిపోవడంతో అక్కడికక్కడే మృత్యువాత పడింది. పక్కనే ఉన్న కనకమ్మ గాయపడింది. వెంటనే క్షతగాత్రురాలిని ఓ ప్రయవేటు ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం హరిపురం పిహెచ్‌సికి తరలించారు. మృతురాలికి తొమ్మిదేళ్ల గణేష్, 14 ఏళ్ల కుమార్తె సమీరా ఉన్నారు. తల్లి మృతి చెందడంతో పిల్లలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామంలో విషాయఛాయలు అలముకున్నాయి. ఎస్ఐ కృష్ణప్రసాద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'ఉపాధి'ని కొనసాగించాలి

వాపమక్ష నాయకుల డిమాండ్

ప్రజాశక్తి- పలాస

ఉపాధి హామీ యథావిధిగా కొనసాగించాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనారి మోహనరావు డిమాండ్ చేశారు. మండలంలోని బొడ్డపాడులో సిపిఐ యంయల్ లిబరేషన్ ఆధ్వర్యాన జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసరావు అధ్యక్షతన శనివారం వామపక్ష నాయకులు రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం భరించాలని చట్టం తీసుకొచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేని పరిస్థితుల్లో ఉపాధి కూలీలకు ఏలా కూలి

మాట్లాడుతున్న వామపక్ష నాయకులు

చెల్లిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విదానాలకు వ్యతిరేకంగా పోరాడతూ భవిష్యత్‌లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్‌కుమార్, సిఐటియు నాయకులు ఎన్.గణపతి, సిపిఐయంయల్ లిబరేషన్ సీనియర్ నాయకులు మద్దిల మల్లేశ్వరరావు, ఎపిసియఎల్‌సి

(మిగతా...2)

ప్రజలకు అందుబాటులో వైద్యం

ఎమ్మెల్యే కూన రవికుమార్

ప్రజాశక్తి- ఆమదాలవలస

మున్సిపాలిటీ పరిధిలోని 23 వార్డుల పట్టణ ప్రజలకు అన్ని వేళలా ప్రభుత్వ వైద్యం అందించాలన్న లక్ష్యంతో చేసిన కృషి ఫలించిందని రాష్ట్ర పియుసి చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మున్సిపల్ కార్యాలయం సమీపంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.5.75 కోట్లతో నిర్మించనున్న ప్రభుత్వ 30 పడకల ఆస్పత్రి భవనాలకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు సేవలు అందించాల్సిన ప్రభుత్వ వైద్యశాల జొన్నవలస ప్రాంతంలో ఉండటంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక మంజూరు సాధించామన్నారు. గత వైసిపి పాలనలో పట్టణంలో 30 పడకల ఆస్పత్రి నిర్మాణం చేపడతామని శిలాఫలకాలు వేశారని, అది కార్యరూపం దాల్చలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యంపై బాధ్యతతో స్పందించి ఆస్పత్రి నిర్మాణానికి ముందడుగు వేసిందన్నారు. పట్టణంతో పాటు నియోజకవర్గం ఇతర నియోజకవర్గాల ప్రజలకు కూడా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు

(మిగతా...2)

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

కంచిలి కళాశాల ఆర్‌ఐఒ తనిఖీ

- 'ప్రజాశక్తి' కథనానికి స్పందన
- ఫిజిక్స్ ల్యాబ్ భవనం ప్రారంభం

విద్యా సామార్థ్యాన్ని పరిశీలిస్తున్న ఆర్‌ఐఒ సురేష్‌కుమార్

ప్రజాశక్తి- కంచిలి

మండల కేంద్రంలోని కంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి ఆర్. సురేష్ కుమార్ శనివారం తనిఖీ చేపట్టారు. ఈ నెల 2న 'ప్రజాశక్తి'లో 'కంచిలి కళాశాలలో సమస్యల తిష్ట' కథనం ప్రచరితమైంది. ఈ కథనానికి ఆర్ఐఒ స్పందించి కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి బోధన, వసతి, ఇతర సౌకర్యాలు, సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో ఆర్‌జెడి అనుమతితో స్పెషల్ ఫీజు నిధులతో నూతనంగా నిర్మించిన ఫిజిక్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్ సొంత నిధులతో నిర్మించిన కెమిస్ట్రీ ల్యాబ్‌ను పరిశీలించారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాలను, నోట్స్ పుస్తకాలను

(మిగతా...2)

విద్యార్థులకు అరుదైన అవకాశం

ప్రజాశక్తి- రణస్థలం

2026 సంవత్సరానికి ఐఐటీ మద్రాస్ వారిచే జనవరి 2 నుంచి 4 వరకు నిర్వహించిన 'ఐఐటి మద్రాస్ శాస్త్ర ఓపెన్ హౌస్' ప్రోగ్రాంకు రణస్థలం మండలంలో ఐరిస్ సాకల్య స్కూల్‌లో చదువుతున్న 50 మంది విద్యార్థులు పాల్గొనడానికి ఆహ్వానం అందింది. ఈ కార్యక్రమానికి దేశ నలుమూలల నుంచి సుమారుగా 6 వేలపైబడి విద్యార్థులు హజరయ్యారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కె.హరికృష్ణ, కరస్పాండెంట్ విద్య మాట్లాడుతూ ఐఐటీ మద్రాస్ క్యాంపస్ గిండి నేషనల్ పార్క్‌తో ప్రత్యేకంగా అనుసంధానించబడి ఉందన్నారు. ఈ సంస్థ కృష్ణ జింకలు, మచ్చల జింకలు వంటి విభిన్న వన్యప్రాణులు విద్యా భవనాల మధ్య సంచరించే అరుదైన పట్టణ పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుందన్నారు. ఐఐటి మద్రాస్‌లో పాల్గొన్న ఐరిస్ విద్యార్థులతో ఐఐటి మద్రాస్ ప్రొఫెసర్స్ ఇంజినీరింగ్, రీసెర్చ్ చేసే విధానం, రోబోటిక్, న్యూఇన్వెన్షన్, ల్యాబ్స్‌లో ఎక్స్పెరిమెంట్స్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారన్నారు.

లైఫ్ సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి- పొందూరు

రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల, కుటుంబ పింఛనుదారులకు విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ పార్కు స్కూల్ ఆవరణంలో ఉచితంగా జీవిత ధ్రువ పత్రాలను అందజేస్తున్నట్లు శనివారం ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంకం ధర్మారావు పేర్కొన్నారు. జనవరి 2 నుంచి ఫిబ్రవరి 28 వరకు ఉచితంగా పెన్షనర్ల లైఫ్ సర్టిఫికెట్స్ (జీవిత ధ్రువపత్రాలు) కంప్యూటరీకరించి అందజేస్తున్నారని తెలిపారు. ఉచితంగా నిర్వహిస్తున్న ఈ అవకాశాన్ని వినియోగించుకుని, తమతమ జీవన ధ్రువపత్రాలు పొందేందుకు రావాలని నిర్వాహకులు కోరారు. ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఫిబ్రవరి 28 వరకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారని పెన్షనర్లందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు పాలవలస దివాకరపాత్రో, అల్లంశెట్టి విజయకుమార్ తదితరులు అధ్యక్షత వహిస్తున్నారని తెలిపారు.

అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

ప్రపంచ దేశాల్లో ప్రత్యేక గుర్తింపు పొంది భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ ఎన్నో అవమానాలు, అడ్డంకులు ఎదుర్కొని నేడు భారతీయు లందరికీ ఆరాధ్యుడిగా నిలిచారని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం మండలం పురుషోత్తపురం పంచాయతీ పరిధిలోని ఫకీర్ సాహెబ్‌పేటలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే కూన రవికుమార్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. పట్టుదలతో విగ్రహాన్ని ఏర్పాటు చేసి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఫకీర్ సాహెబ్‌పేట పూలే, అంబేద్కర్ యువతను అభినందించారు. ఫకీర్ సాహెబ్‌పేట యువత కోరిన కమ్యూనిటీ భవనం నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని కేంద్రమంత్రి హామీఇచ్చారు. కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ శివ్వాల సూర్యనారాయణ,

మాట్లాడుతున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేడాడ రామ్మోహనరావు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు బోనెల అప్పారావు, తమ్మినేని చంద్రశేఖర్, టిడిపి నాయకులు కిల్లి సిద్ధార్థ, పల్లి సురేష్, కిల్లి శేషు, నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీల ప్రగతిలో నిధులు కీలకం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

గ్రామ పంచాయతీలకు సకాలంలో నిధులు రావడం సంతోషదాయకమని ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. నగరంలో ఓ హోటల్‌లో ఎపి పంచాయతీరాజ్ ఛాంబర్, ఎపి సర్పంచ్ సంఘం నిర్వహించిన సమావేశంలో శనివారం పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం సకాలంలో డైరెక్టుగా సర్పంచ్‌ల ఖాతాల్లోని 15 ఫైనాన్స్ నిధులు జమ చేయడం అభినందనీయమని, పల్లెపండుగ కింద నాలుగు వేల కిలోమీటర్ల రహదారుల నిర్మాణం, విద్యుత్ లైట్లు, పారిశుధ్యం మెరుగు, మురుగు కాలువల ఆధునికీకరణ, పెద్దఎత్తున మౌలిక సదుపాయాలు కల్పించడం, తా గునీరు, సాగునీరు, పిల్ల కాలువలు ఆధునికీకరణ వంటి అనేక పనులు జరుగుతున్నాయన్నారు. సర్పంచ్ సంఘం పోరాట ఫలితమే అని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ వైవి రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు బానోజీనాయుడు, రాష్ట్ర ప్రతినిధి అనెపు రామకృష్ణ, శాలివాహనం సర్పంచ్ కొంక్యాన ఆదినారాయణ, సానివాడ సర్పంచ్ రుప్ప లక్ష్మి, రమణమూర్తి పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఎన్నికలపై అవగాహన

కవిటి: మండలంలోని కొత్తూరులోని యూత్ కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో శనివారం యూత్ కాంగ్రెస్ ఎన్నికలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పూడి కిరణ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ఎపి యూత్ కాంగ్రెస్ ఎలక్షన్స్ ఇన్‌ఛార్జ్ డెన్నిస్ థామస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం నుంచి మండల స్థాయి వరకు యూత్ కాంగ్రెస్ ఎన్నికలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నామినేషన్లు జనవరి 7 నుంచి స్వీకస్తామని తెలిపారు. రాష్ట్ర కమిటీకి రూ.7,500, జిల్లా కమిటీకి రూ.3,000 నామినేషన్ ఫీజుతో ఐవైసి యాప్ ద్వారా దరఖాస్తు చేయవచ్చని చెప్పారు. ఓటు హక్కు కోసం రూ.50తో మెంబర్షిప్ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేత్ర వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

మండలంలోని భావనపాడులో ఉద్దానం అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యాన శంకర్ ఫౌండేషన్ సౌజన్యంతో శనివారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైంది. శిబిరంలో వైద్యులు దినేష్, ఆప్తాలమిక్ అధికారి దాస్ సేవలు అందించారు. 53 మందికి నేత్ర వైద్యపరీక్షలు నిర్వహించగా, ఏడుగురిని నేత్ర చికిత్సకు రిఫర్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్దానం అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపకులు

నేత్రాలను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

తామాడ లక్ష్మణరావు మాట్లాడుతూ నేత్ర ఆరోగ్యంపై ప్రజలు శ్రద్ధ వహించాలని కోరారు. కార్యక్రమంలో రామారావు, గుంటు విజయ్ బ్రదర్స్, మండల మహేష్, అడ్ల రాజేష్, కర్ని వెంకటరమణమూర్తి, గిన్ని రాజు, బై.జంగమయ్య, దండుపాటి పవన్‌కుమార్, పరపతి పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ

సోంపేట : మండలంలోని రుషభద్రలో ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకంలో భాగంగా జిల్లా వనరుల కేంద్రం రబీ 2025-26 సీజన్‌లో పంటల్లో మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖరీఫ్ వరి, రబీ నువ్వులు పంటల్లో ఎరువుల యాజమాన్యం, పురుగు, తెగులు యాజమాన్యం, ఉద్యాన పంటలపై మేలైన యాజమాన్య పద్ధతలు గురించి రైతులకు తెలియజేశారు. ముఖ్య అతిథి వ్యవసాయ మార్కెట్ కమిటీ, కంచిలి మద్దెల విజయలక్ష్మి పాల్గొని రైతులకి

శిక్షణ ఇస్తున్న వ్యవసాయ అధికారులు

శిక్షణ ధ్రువపత్రాలు అందజేశారు. కార్య క్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు సిహెచ్.వెంకటరావు, రాగోలు వ్యవసా య పరిశోధన కేంద్రం, శాస్త్రవేత్త డాక్టర్ ఉదయబాబు, సోంపేట ఎడిఎ భవానీ శంకర్, ఎఒ బి.నరసింహమూర్తి, ధన లక్ష్మి,సర్పంచ్ బి.విశ్వనాథం పాల్గొన్నారు.

'మహా' ఉత్సాహంగా...

సాయంత్రమే విశాఖకు రైలులో బయలు దేరారు. వీరితో పాటు బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, పోస్టల్ యూనియన్లకు చెందిన ఉద్యోగులూ పయనమయ్యారు. సిఐటియు అఖిలభారత మహాసభల సందర్భంగా ప్రజలను సమీకరించేందుకు వివిధ సంఘాల నాయకులు పెద్దఎత్తున ప్రచారం సాగించారు. ర్యాలీ, సభకు సంబంధించి రహదారుల కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పోస్టర్ల ఆవిష్కరణ, సభలు, సమావేశాలు నిర్వహించి విశాఖ సభకు తరలి వెళ్లేలా సమయాత్తం చేశారు.

మత్తు పదార్థాలతో భవిష్యత్ నాశనం

భయపడే పరిస్థితికి పోలీసు అధికారులు చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. కేంద్ర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోదపిందన్నారు. ఈగలు లాంటి శేఖా ఏర్పాటుతో ప్రతిఒక్కరూ డేగ కళ్లతో డ్రగ్స్ నియంత్రణకు సహకారం అందించాలన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిఒక్కరూ ఒక సైనికుడు లా పోరాడాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలకు సరదాగా అలవాటు చేసుకుంటే అది వ్యసనంగా మారి జీవితాన్ని నాశనం చేస్తుందని అన్నారు. అంతకుముందు పోలీస్‌స్టేషన్ వద్ద అభ్యుదయం సైకిల్ యాత్ర పైలాన్ ఆవిష్కరించారు. అక్కడ నుంచి అభ్యుదయం సైకిల్‌యాత్రలో పాల్గొన్నారు. కేంద్రమంత్రి సైకిల్ తొక్కి ఆకట్టుకున్నారు. హోంమంత్రి అనిత స్కూటీ నడిపారు.

'ఉపాధి'ని కొనసాగించాలి

జిల్లా కార్యదర్శి పత్తిరి దానేసు, సిపిఐ జిల్లా నాయకులు లండ వెంకటరమణ, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకులు పోతనపల్లి కుసుమ, ఉత్తరాంధ్ర మహిళా సంఘం నాయకులు పోతనపల్లి అరుణ, ఎఐకెఎం జిల్లా నాయకులు మద్దిల రామారావు, జనశక్తి నాయకులు కోనేరు

మొదటి పేజీ తరువాయి

స్వాగతం పలికేందుకు ఎండలో నొల్చిని ఉన్న విద్యార్థులు

రమేష్, ఉత్తరాంధ్ర మహిళా సంఘం నాయకులు పి.నాగమణి, పిడియస్‌యు రాష్ట్ర కార్యదర్శి మద్దిల వినోద్, రైతు సంఘం నాయకులు జుత్తు వీరాస్వామి పాల్గొన్నారు.

అగ్నిమాపక కేంద్రం ప్రారంభం

ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధిలోని అమీర్‌సాహెబ్‌పేట వద్ద నూతనంగా నిర్మించిన అగ్నిమాపక కేంద్రాన్ని హోంమంత్రి అనిత ప్రారంభించారు. అభ్యుదయం సైకిల్ యాత్ర సందర్భంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యాన నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, నరసన్నపేట, పలాస, ఎచ్చెర్ల ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, గౌతు శిరీష, ఎన్.ఈశ్వరరావు విశాఖ రేంజ్ ఐజి గోపీనాథ్‌జెట్టి, ఈగల్ ఐజి రవికృష్ణ, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, పలాస, టెక్కలి, శ్రీకాకుళం డిఎస్‌పిలు, సిఐ, ఎస్ఐలు పాల్గొన్నారు.

'అభ్యుదయం'లో అవస్థలు

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా నిర్వహించిన 'అభ్యుదయం' సైకిల్ యాత్ర ముగింపు వేడుకల్లో సభా నిర్వహణలో జాప్యంతో మహిళలు, విద్యార్థులకు అవస్థలు తప్పలేదు. మధ్యాహ్నం ఒంటి గంటకు సభ ప్రారంభమవుతుందని చెప్పడంతో మహిళా సంఘాల సభ్యులు ఉదయం 11 గంటలకే సభాస్థలికి చేరుకున్నారు. అయితే సభ 3 గంటల వరకు ప్రారంభం కావడం కాకపోవడంతో మహిళలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కనీసం భోజనం సదుపాయం కూడా కల్పించలేదని వాపోయారు. మరోవైపు స్థానికంగా ఉన్న విద్యార్థులు ఉదయం 11 గంటల నుంచి ఎండలో నిల్చివడంతో అసహనానికి లోనయ్యారు.

సభా నిర్వహణలో జాప్యం

ముగింపు సభ నిర్వహణలో జరిగిన జాప్యం విద్యార్థులు, మహిళలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. నరసన్నపేట, పలాసతో పాటు ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన విద్యార్థులను సభా స్థలికి తరలించారు. అదే విధంగా అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులను కూడా ఉదయం నుంచే ప్రాంగణానికి తీసుకువచ్చారు. అయితే మంత్రులు నిర్ణయించిన సమయానికి దాదాపు రెండు గంటల ఆలస్యంగా రావడంతో సభ ప్రారంభం ఆలస్యమైంది. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో మహిళలు, స్టానిక విద్యార్థులు ఎక్కువసేపు నిల్చోవాల్సి వచ్చి తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొన్నారు. ముఖ్యంగా ఉదయం నుంచే అక్కడకు చేరుకున్న మహిళలకు కనీసం భోజనం సదుపాయమూ కల్పించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్న కార్యక్రమాల్లో సమయపాలన పాటించకపోవడంపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తూ, భవిష్యత్‌లో ఇలాంటి కార్యక్రమాల్లో ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని మెరుగైన ఏర్పాట్లు చేయాలని కోరారు.

కెజిబివిల్లో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

ఉపాధ్యాయులు కలిపి మొత్తం 29 పోస్టులు ఉన్నాయన్నారు. అలాగే మండలస్థాయి పరిధిలో సహాయకులు, ప్రధాన వంట మనుషులు, సహాయ వంట మనుషులు, కాపలాదారులు, పారిశుధ్య కార్మికులు కలిపి మొత్తం 26 ఖాళీలు ఉన్నట్లు వివరించారు. సాధారణ అభ్యర్థులకు 18 నుంచి 45 ఏళ్లు ఉండాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి 50 ఏళ్ల వరకు సడలింపు ఉంటుందని చెప్పారు. మండలస్థాయి పోస్టులకు దరఖాస్తు చేయాలనుకునే వారు సంబంధిత మండల విద్యాశాఖ కార్యాలయాల్లో దరఖాస్తులు పొంది, అక్కడే సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. జిల్లాస్థాయి పోస్టులకు దరఖాస్తు చేసే వారు శ్రీకాకుళంలోని సమగ్ర శిక్షా జిల్లా కార్యాలయంలో దరఖాస్తు ఫారాలను పూర్తి చేసి అందజేయాలన్నారు. ఈ నెల 3 నుంచి 11వ తేదీ వరకు కార్యాలయ పనిదినాల్లో దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. అభ్యర్థులు తమ ధ్రువపత్రాల నకళ్లను జతచేయాలని ప్రాజెక్టు అధికారికి ఇవ్వాలన్నారు. అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ప్రజలకు అందుబాటులో వైద్యం

వంద పడకల ఆస్పత్రిని తీసుకురావడానికి ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేడాడ రామ్మోహనరావు, మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ తమ్మినేని గీతాసాగర్, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షులు తమ్మినేని సుజాత, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కూన వెంకట రాజ్యలక్ష్మి టిడిపి నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, నూకరాజు, మాధవి, హనుమంతు బాలకృష్ణ, ఆంజనేయులు, మురళీధర్, నాగళ్ల పాల్గొన్నారు.

కంచిలి కళాశాల ఆర్ఐఒ తనిఖీ

తనిఖీ చేశారు. సంకల్ప్ పథకం అమలు తీరును పరిశీలించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ముస్తాబు పథకాని, ఆర్ఓ ప్లాంట్, మరుగుదొడ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అధ్యాపకులతో మాట్లాడారు. గతేడాది కంటే ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం పెరిగేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉరిటి జగదీష్‌కుమార్, కె.సిహెచ్.పట్నాయక్, వేణుగోపాల్, దాస్ పాల్గొన్నారు.

డిపో వద్ద మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న కార్మికులు (ఫైల్)

ఐఎంఎల్ కార్మికుల అలుపెరగని పోరు

ఏదో ఉన్న ఊళ్లో కాస్తా కూస్తో డబ్బులు తెచ్చుకుని బతుకుతున్న హమాలీలకు ప్రభుత్వ షాక్ నిచ్చింది. ఎచ్చెర్లలోని ఇండియన్ మేడ్ లిక్కర్ (ఐఎంఎల్) డిపోను విడదీసి టెక్కలిలో కొత్తగా డిపో ఏర్పాటు చేస్తూ గతేడాది జూలై ఎనిమిదో తేదీన ఇచ్చిన సర్క్యులర్ వారికి శరాఘాతంగా మారింది. ప్రభుత్వ నిర్ణయంపై కార్మికులు తీవ్రంగా రగిలిపోయారు. తమ ఉపాధికి గండికొడుతున్న ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఎపి స్టేట్ బెవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ లోడ్ అండ్ అన్ లోడింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన కార్మికులు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వివిధ రూపాల్లో ఆందోళన సాగించారు.

ఎచ్చెర్ల డిపోను విడదీస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు

వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టిన హమాలీలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలో 1986లో అప్పటి ప్రభుత్వం దళితులకు చెందిన భూముల్లో యారక్ బాటిలింగ్ యూనిట్ ఏర్పాటు చేసింది. తమకు ఉపాధి దొరకుతుందని భావించి దాదాపు వంద దళిత కుటుంబాలు నాలుగు ఎకరాల భూమిని ప్రభుత్వానికి అప్పగించాయి. ఇందులో లోడింగ్, అన్‌లోడింగ్ పనులు చేసుకునేందుకు రోజువారి కూలీ ప్రాతిపదికన 80 మందికి పనికల్పించారు. అప్పటి నుంచి ఆ కుటుంబాలు దీనిపై ఆధారపడి బతుకుతున్నాయి. అప్పట్లో సారా తయారీ కేంద్రంగా ఉన్న ఆ కేంద్రం క్రమేణా ఎపి బెవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యాన ఐఎంఎల్ డిపోగా రూపాంతరం చెందింది. ప్రస్తుతం దానినే విడగొట్టి టెక్కలిలో డిపో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఒక సర్క్యులర్‌ను జారీ చేసింది. ప్రభుత్వ సొంత గోడౌన్ ఉండగా అదనంగా అద్దె చెల్లించి టెక్కలిలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందంటూ కార్మికులు ఆందోళనలకు దిగారు. ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో ఆందోళనలను ఉధృతం చేశారు. డిపో ఎదుటే మోకాళ్లతో, పొర్లు దండాలతో నిరసనలు తెలిపారు. వామపక్షాల ఆధ్వర్యాన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించి డిపో తరలింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో కలెక్టరేట్ వద్ద కుటుంబాలతో నిరసన తెలిపారు.

డిపో తరలింపులో అధికార పార్టీ నేత హస్తం

ఎచ్చెర్ల ఐఎంఎల్ డిపో తరలింపులో అధికార పార్టీకి చెందిన ఓ ముఖ్యనేత హస్తముందని ఆరోపణలు వస్తున్నాయి. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో ఉన్న మద్యం షాపుల యజమానులకు ప్రయోజనం చేకూర్చడానికే టెక్కలిలో డిపో ఏర్పాటు చేస్తున్నారంటూ హమాలీలు అంటున్నారు. అదీగాక తన సొంత మనుషులకు చెందిన గోడౌన్‌కు అద్దెరూపంలో ప్రభుత్వం నుంచి డబ్బులు ఇప్పించడానికేనంటూ మరోపక్క ప్రచారం సాగుతోంది. టెక్కలిలో డిపో ఏర్పాటు చేస్తే తన నియోజకవర్గానికి చెందిన కొంతమంది మనుషులకు ఉపాధి కల్పించొచ్చనే ఆలోచనతోనే డిపో తరలించాలని చూస్తున్నారని హమాలీలు అంటున్నారు.

హమాలీల ఉపాధికి గండికి

ఎచ్చెర్ల ఐఎంఎల్ డిపోను విడదీసి టెక్కలిలో కొత్త డిపో ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంతో ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికుల ఉపాధిపై తీవ్ర ప్రభావం చూపనుందన్న చర్చ నడుస్తోంది. ఎచ్చెర్లలో పనిచేస్తున్న కార్మికులకు రోజు వారి వచ్చే ఆదాయం సగానికి పడిపోనుంది. టెక్కలిలో ఏర్పాటు చేయనున్న డిపోలో తమలో కొంత మందికి పని కల్పించాలని డిమాండ్ చేస్తూ మరోసారి ఆందోళనలకు సిద్ధమవుతున్నారు.

డిసిఐ పరిరక్షణ ఉద్యమం చారిత్రాత్మకం

డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యాన నిరసన తెలుపుతున్న ఉద్యోగులు (ఫైల్)

సిఐటియు పోరాటంతో ఆగిన ప్రయివేటీకరణ

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డిసిఐ) పరిరక్షణ పోరాటాన్ని చారిత్రాత్మకంగా చెప్పొచ్చు. 2018లో డిసిఐని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నూటికి నూరు శాతం ప్రైవేటుపరం చేయాలని నిర్ణయించింది. మొత్తం 1200 మంది ఉద్యోగుల్లో 1000 మంది సముద్రంలోని డ్రెడ్జింగ్ పనుల్లోనూ, 200 మంది పోర్టు ఆవరణలోగల డిసిఐ ఆఫీసులోనూ నాడు పనిచేసేవారు. అక్కడ సిఐటియు ఒక్కటే యూనియన్‌గా ఉంది. డిసిఐ ప్రైవేటీకరణ నిర్ణయం తదుపరి అక్కడ సిఐటియు ఏడాదిపాటు నిరంతర పోరాటం సాగించింది. రెండు లక్షల కరపత్రాలను విశాఖలోనే పంచి ప్రజలను చైతన్యవంతం చేసింది. డిసిఐ ప్రైవేటీకరణకు వ్యతిరేకమా ? అనుకూలమా ? అని బ్యాలెట్ నిర్వహించింది. నూటికి 99 శాతం మంది ప్రైవేటీకరణను వ్యతిరేకించారు. ఏడాది కాలం పాటు పోరాటాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో డిసిఐ ప్రైవేటీకరణ జరిగితే తమ భవిష్యత్ అంధకారం అవుతుందన్న ఆవేదనతో విజయనగరానికి చెందిన డిసిఐ ఉద్యోగి ఆత్మహత్యకు కూడా పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో డిసిఐ ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, కార్మికులు, మహిళా ఉద్యోగులు నిరసనలను తీవ్రం చేశారు.

పార్లమెంట్‌లో చర్చ

పార్లమెంట్‌లో ఈ సమస్యపై చర్చ నడిచింది. డిసిఐలో తక్కువ మంది ఉద్యోగులు, కార్మికులే అయినా పట్టుదలగా వారందరినీ సిఐటియు నిలబెట్టి పోరాటాన్ని సాగించింది. ప్రైవేట్ పరం అయితే సముద్రంపైనా, డ్రెడ్జింగ్ రంగంపైనా విదేశీ పట్టుపెరిగి దేశ రక్షణకే ప్రమాదం అని అందరికీ తెలియజెప్పింది. పోరాటం తీవ్రమవుతున్న దశలో తప్పనిసరి పరిస్థితుల్లో 2019 ఎన్నికలకు ముందు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ డిసిఐ ప్రైవేటీకరణను నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటించాల్సి వచ్చింది. ఆ తర్వాత డిసిఐ కేంద్ర కార్యాలయాన్ని సొంత భవనం విశాఖనగరంలోని హెచ్‌బి కాలనీలోకి మార్చడంతో ఉద్యోగులు, కార్మికుల్లో సంతోషంగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రైవేటీకరణ ప్రమాదం నుంచి బయటపడి వైజాగ్ పోర్టు ట్రస్ట్ ప్రధాన పర్యవేక్షణలో నూతన భవనంలో డిసిఐ 2021 నుంచీ కొనసాగుతోంది.

తొలి నుంచీ పోరాటాలే...

1991 నుంచి ప్రైవేటీకరణ, సరళీకరణ, గ్లోబలైజేషన్ (ఎల్‌పిజి) విధానాలపై నిరంతర సమరశీల పోరాటాలను నిర్వహిస్తున్న ట్రేడ్ యూనియన్ సిఐటియు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో కాంట్రాక్టీకరణకు వ్యతిరేకంగా, షిప్‌యార్డు, బిహెచ్‌ఇఎల్, విశాఖ పోర్టు, జింక్ తదితర సంస్థల్లో ఈ సంఘం క్రియాశీలకంగా మడు దశాబ్దాలుగా ప్రైవేటీకరణపై పోరాడుతోంది. అడుగడుగునా ప్రభుత్వం నిర్బంధం విధిస్తున్నా ఎక్కడా వెరవలేదు. అదే ఆ సంఘాన్ని కార్మికుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిపింది.

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీకాకుళం
ఆదివారం 4
జనవరి 2026

విశాఖలో 'డప్పుల శబ్దం'

గాజువాకలో డప్పుల శబ్దం ప్రదర్శనలో పాల్గొన్న నాయకులు

పార్వతీపురంలో ప్రచార ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, కార్మికులు

మోసయ్యపేటలో బొట్టు పెట్టి బహిరంగసభకు ఆహ్వానిస్తున్న ఐద్వా నేతలు

గాజువాక : సిఐటియు అఖిల భారత మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ కెవిపిఎస్, ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో డప్పుల శబ్దం పేరుతో పాత గాజువాకలో శనివారం కార్మిక మహా ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శనను సిఐటియు సీనియర్ నాయకులు ఎన్.రాజేంద్రప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. పాత గాజువాక నుంచి బయలుదేరిన ప్రదర్శన కొత్త గాజువాక మీదుగా మళ్లీ పాత గాజువాక వరకు సాగింది. భారీ ఎత్తున డప్పులు మోగిస్తూ, ప్రదర్శన చేపట్టారు. అనంతరం జరిగిన సభలో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎ.మాల్యాద్రి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు కార్మికులకు హాని చేస్తూ, కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాసేలా ఉన్నాయని తెలిపారు. ఎపి డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎమ్‌డి.ఆనందబాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.రాంబాబు, సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, ఎం.శ్రీదేవి, ఎల్.బంగారునాయుడు, ఎ.లోకేశ్వరరావు, జి.అప్పారావు, ఇమ్మానుయేలు, ఎం.సరోజినీ, డి.అప్పారావు పాల్గొన్నారు.

కదులుతున్న కార్మికులు

నేడు విశాఖలో సిఐటియు మహా ప్రదర్శన, బహిరంగ సభ ● ఉత్తరాంధ్రలో హోరెత్తిన ప్రచారం

ఈ నెల 4న విశాఖ నగరంలో జరిగే సిఐటియు మహా ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలంటూ శనివారం ఉత్తరాంధ్రలో ప్రచారం హోరెత్తింది. ఈ సంఘం కార్యకర్తలు కార్మిక వాడల్లో ఇంటింటికీ తిరిగి ప్రజలను ఆహ్వానించారు. బహిరంగ సభకు 'మేము సైతం' అంటూ అన్ని రంగాల కార్మికులూ కదులుతున్నారు. స్కీం వర్కర్లతో పాటు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు ఎవరికి వారే సొంత డబ్బులతో బస్సులను ఏర్పాటు చేసుకొని బహిరంగ సభకు తరలివెళ్లేందుకు సమాయత్తం అవుతున్నారు.

పరవాడ : విశాఖ ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి మున్సిపల్ గ్రౌండ్ వరకు జరిగే కార్మిక మహా ప్రదర్శనను, మున్సిపల్ గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలంటూ శనివారం పరవాడ మండలం తానాం, లంకెలపాలెం, పరవాడ, ఎన్‌టిపిసి, పసుపురపల్లి ప్రాంతాల్లో సిఐటియు నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, స్కీం వర్కర్లకు కనీస వేతనాలను చట్టబద్ధంగా అమలు చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పకడ్బందీగా అమలు చేయాలని, కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రొంగలి కన్నం నాయుడు, జి.సన్యాసిరావు, పి.చిరంజీవి, సత్తిబాబు, తాతారావు, నక్షత్రం, వీరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

మందస మండలం రైస్ మిల్లు కూడలి వద్ద ప్రచారం చేస్తున్న సిఐటియు నాయకులు

యలమంచిలిటౌన్ (అచ్యుతాపురం) : అచ్యుతాపురం మండలం, మోసయ్యపేట గ్రామంలో ఐద్వా నేతలు వినూత్నంగా ప్రచారం చేశారు. ఐద్వా కన్వీనర్ ఆర్.లక్ష్మి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి మహిళలకు బొట్టుపెట్టి, బహిరంగకు రావాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో కడారి కాసులమ్మ, ఉష, అన్నపూర్ణ పాల్గొన్నారు.

రాంబిల్లిలో మాట్లాడుతున్న సిఐటియు నేత దేముడునాయుడు

యలమంచిలి టౌన్ (రాంబిల్లి) : రాంబిల్లి మండల కేంద్రంలోని కొబ్బరితోటలో సిఐటియు మండల కార్యదర్శి జి.దేముడు నాయుడు కార్మికులతో సమావేశమయ్యారు. విశాఖలో జరిగే కార్మిక మహా ప్రదర్శన, బహిరంగ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కార్మికులు పాల్గొన్నారు.

ములగాడ : ప్రజానాట్యమండలి మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యంలో 60వ వార్డు పరిధిలో డప్పుల శబ్దం పేరుతో డప్పు కళాకారులు ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో బి.ప్రసాద్, డి.రాము, బి.సూరిబాబు, కళాకారులు డి.సూరిబాబు, జె.రామారావు, కుమార్, బి.రాజు, బి.రాంబాబు, కె.రమణ, కె.శరత్ తదితరులు పాల్గొన్నారు.

60వ వార్డులో డప్పులు కొడుతూ ప్రచారం చేస్తున్న కార్మికులు

పార్వతీపురంటౌన్ : పార్వతీపురం మున్సిపల్ కార్యాలయం నుంచి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మన్యం జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ విశాఖపట్నం ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు మహా ప్రదర్శన ప్రారంభం కానుందని చెప్పారు. అనంతరం మున్సిపల్ స్టేడియం వద్ద బహిరంగ సభ జరగనుందని తెలిపారు. కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బి.సూరిబాబు, సిహెచ్.సింహాచలం, మామిడి శివ, శంకర్రావు, గంగరాజు, శ్రీను, గంగ్గేలు, ఇప్పలమ్మ, పాపులమ్మ, డ్రైవర్లు, మేస్త్రీలు పాల్గొన్నారు.

కొమరాడ : మండలంలో కూనేరు, రామభద్రపురం తదితర అంగన్వాడీ కేంద్రాల వద్ద చలో విశాఖ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు కె.సాంబమూర్తి, అంగన్వాడీ యూనియన్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. మండలంలోని ఆశా, అంగన్‌వాడీ, సిహెచ్‌డబ్ల్యులు, విఒఎలు, ఆటో కార్మికులు, మిడ్‌డే మీల్స్ వర్కర్లు, విఆర్‌ఎలు, గ్రీన్ అంబాసిడర్లు, గిరిజనులు, వ్యవసాయ కూలీలు, రైతులంతా ఆదివారం ఉదయం 6.30 గంటలకు గుమడ రైల్వే స్టేషన్‌కు చేరుకోవాలని వారు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

సీతానగరం: విశాఖలో ఆదివారం జరిగే సిఐటియు బహిరంగ సభను జయప్రదం చేయాలని సిఐటియు మన్యం జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు పిలుపునిచ్చారు. సీతానగరం మండలంలోని సూరంపేట వద్ద ఎఫ్‌సిఐ, సివిల్ సప్లై గోడౌన్ హమాలీ యూనియన్ కార్మిక సభ అధ్యక్షులు పిన్నింటి వెంకటరమణ అధ్యక్షతన జరిగింది. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ.ధనంజయ, వేణు మాట్లాడారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బంటు దాసు, హమాలీ యూనియన్ నాయకులు సిరికి అప్పలనాయుడు, సివిపి శ్రీనివాసరావు, గొట్టాపు సింహాచలం, అక్కేన సింహాచలం, సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకటరమణ, మేస్త్రీలు, కార్మికులు పాల్గొన్నారు.

బలిజిపేట : మండలంలోని పెద్దింపేటలో ప్రజా సంఘాల నేతలు చలో విశాఖ బహిరంగ సభ జయప్రదానికి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు వెన్నెల వేణు, మజ్జ దుర్గా రావు, గౌరీశ్వరరావు, ఎం.సూరీడమ్మ తదితరులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల : నెల్లిమర్ల జ్యూట్‌మిల్ గేటు వద్ద కార్మికులతో సిఐటియు నాయకులు కిల్లంపల్లి రామారావు సమావేశం నిర్వహించారు. సిఐటియు పోరాట ఫలితంగా అక్రమ లాకౌట్ అయిన జ్యూట్‌మిల్ తిరుగుతుందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో విశాఖలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో టి.వెంకట్రావు, ఎస్.రామారావు, ఎన్.అప్పారావు, పి.రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురంలో ప్రచార జాతాలో పాల్గొన్న నాయకులు

మల్కాపురంలో ఆటో ప్రచార జాతా

ములగాడ : సిఐటియు మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యాన ఆటో ప్రచార జాతా చేపట్టారు. ఈ జాతాను సిఐటియు మల్కాపురం జోన్ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణమూర్తి ప్రారంభించారు. ఈ జాతా మల్కాపురం, శ్రీహరిపురం, హెచ్‌పిసిఎల్, షిప్‌యార్డు, సింధియా, నేవల్ డాక్‌యార్డు పరిధిలోని గొడౌన్స్, ధనరెడ్డి అండ్ గంగిరెడ్డి షిప్పింగ్, శరత్ చటర్జీ, బోత్ర ఐపిఎల్ గొడౌన్స్ ప్రాంతాల్లో సాగింది. అనంతరం జరిగిన సభలో సిఐటియు మల్కాపురం జోన్ నాయకులు, ముఠా కార్మిక సంఘం అధ్యక్షులు పి.పైడిరాజు మాట్లాడుతూ, బహిరంగ సభకు కార్మికులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆటో ప్రచార జాతాలో ప్రజానాట్యమండలి ప్రతినిధులు వై.గంగాధర్, సాయి, ఎం.కోటి, శరత్ తదితరులు పాల్గొన్నారు.

కొమరాడ.. అంగన్‌వాడీలతో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు సాంబమూర్తి

పరవాడలో నిర్వహిస్తున్న ప్రచారం

సీతానగరంలో రైస్ మిల్లు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు నాయకులు రెడ్డి వేణు

CITU
18th ALL INDIA CONFERENCE

ఏర్పాట్లతో నిమగ్నమైన కార్మికులు

బహిరంగ సభ సన్నద్ధత

ఆదివారం విశాఖ నగరంలోని ఇందిరా ప్రియదర్శిని (పాత మున్సిపల్ స్టేడియం)లో జరిగే సిఐటియు బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయి. తొలుత ఆర్‌టిసి కాంప్లెక్స్ సమీపంలోని ఎల్‌ఐసి బిల్డింగ్, అంబేద్కర్ కూడలి నుంచి మహా ప్రదర్శన ప్రారంభమై ఇక్కడకు చేరుకుంటుంది. ఈ నేపథ్యంలో నగరమంతటా ఎర్రజెండాలు, తోరణాలతో అందంగా ముస్తాబైంది. మహా ప్రదర్శనలో రెడ్‌షర్ట్ వాలంటీర్ల కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలువనుంది.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న నాయకులు

సిఐటియు అఖిల భారత మహాసభలో
వాలంటీర్ల విశేష సేవలు

- విశాఖ నగరం ముస్తాబు, వేదిక ఏర్పాటులోనూ కీలకపాత్ర
- బహిరంగ సభలో సేవలందించేందుకు సమాయత్తం

మహాసభలో ప్రతినిధులకు సేవలందిస్తున్న వాలంటీర్లు

ప్రజాశక్తి - ప్రత్యేక ప్రతినిధి, కామ్రేడ్ అనతలవట్టం ఆనందన్ నగర్

సిఐటియు 18వ అఖిల భారత మహాసభలో మేము సైతం అంటూ వాలంటీర్లు విశేష సేవలందించారు. సిఐటియుతోపాటు ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి సుమారు 500 మంది సహాయ సహకారాలు అందించారు. కార్మిక పోరాటాల దశ, దిశలను నిర్దేశించే అఖిల భారత మహాసభ ప్రతినిధుల సభకు విశాఖపట్నంలోని ఎయు కన్వెన్షన్ సెంటర్ వేదికైన విషయం విదితమే. ఈ కార్యక్రమానికి దేశంలో అన్ని రాష్ట్రాల నుంచి సుమారు 1200 మంది ప్రతినిధులు హాజరయ్యారు. మహాసభకు కేరళ, ఇతర కొన్ని రాష్ట్రాల నుంచి ప్రజాప్రతినిధులు సైతం హాజరయ్యారు. ఈ అతిథులందరికీ ఆతిథ్యం అందించడంలో ఎటువంటి ఇబ్బందులూ చోటుచేసుకోకుండా కట్టుదిట్టంగా ప్రణాళికా బద్ధంగా వాలంటీర్లు సేవలందించారు. డిసెంబరు 31 నుంచి ప్రారంభమైన ఈ మహాసభ.. 4న జరిగే ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో జరిగే బహిరంగ సభతో ముగియనుంది. ఈ నేపథ్యంలో వారం రోజుల ముందుగానే విశాఖపట్నం చేరుకున్నారు. విశాఖ నగరంలోని కూడళ్లను అరుణ పతాకాలతో సుందరంగా అలంకరించడంలో తమ వంతు సహకారం అందించారు. అదే విధంగా ఎయు కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అనంతవట్టం ఆనందన్ నగర్ వేదికను రూపొందించడంలోనూ సహకరించారు. అతిథులకు ఎటువంటి అసౌకర్యాలూ లేకుండా రవాణా సౌకర్యాలు కల్పించారు. ఈ మహాసభకు హాజరైన ప్రతినిధులను ఎయు కన్వెన్షన్ సెంటర్‌లోని ప్రాంగణానికి చేర్చడం, సమావేశం అనంతరం తిరిగి వారికి వసతి కల్పించిన హోటళ్లకు తరలించడంలోనూ ఉత్సాహంగా పనిచేశారు. అతిథులకు భోజన శాలల్లోనూ సేవలందించారు. చలిలోనూ రాత్రింబవళ్లు సేవలందించి ప్రతినిధుల మన్ననలు పొందారు. ఆదివారం జరిగే బహిరంగ సభలోనూ తమ సేవలను కొనసాగించేందుకు సమాయత్తం అయ్యారు.

శ్రామిక భూమిక



పారిశ్రామిక పారిజాతం కోసం
స్వర్గానికి గురి పెట్టిన పొగగొట్టాలే
చట్టాలను నేల మట్టానికి తొక్కేస్తున్నాయి...
మేధో హక్కులో వాటా ఉన్నా
మేత హక్కుల డాటా దొరకదు...
మేడేలు తెచ్చిన త్యాగాలు కాలేవు
నీరోలు వాయించే ఫిడేళ్లు...
కూలి పైసల ఆశలతో బులిపిస్తూ
కోటి కలల్ని నమ్మబలికిస్తూన్న
బహుళ జాతి
కోరుకుంటున్న మరబలికి
ఇప్పుడు
ఇరవై బాహువుల పని సరిపోదు
ఇల నెలవైన
సైకత తైలపు కొలువులో
ఇల్లు గడవడానికి
వెయ్యి చేతుల నైపుణ్యం కావాలి...
పది తలల తెలివిడి చాలదు
శతావధాన శిఖరారోహణాలు కావాలి...
పటిమ ఉంటే
పదవి ఊడదనే భ్రమలేదు
పాదాభివందనాలు చేసినా సరే....
బతిమాలినా
బుగ్గిలోని బతుకు చెల్లునా...
చిట్లిపోయిన
శివుని విల్లు అతుకునా.....
ప్రతిభలోనూ మేలిమికే
ఎక్కే మెట్టు దొరుకుతుంది
పోటీలో ఎగబాకడానికి
పొట్టలో డొక్కలాడిస్తే కుదరదు
మెక్కే మెతుకులూ అంతే...!!
అమ్ములపొదిలోని సమ్మెని కూడా
అమ్మకానికి పెట్టేస్తున్న స్వాములకు
కౌరవుల పైరవీలకు
కాల్మొక్కే పతాకాలకు
కార్మికుల ఓర్మిలో కానరావు
ఒరలో విశ్రాంతి తీసుకొంటున్న
వీర కరవాలాల ఆకలి చేవ్రాళ్లు....!!

లాభాల గనిలోని లావాలు

లాభాల కోసమే
ఇప్పుడు వాడు
ఆలోచించడం లేదు
దాస్యానికి కూడా
దస్తావేజులు రాయాలంటున్నాడు
తెల్ల కాగితాల కట్టల్లోకి
పట్టా భద్రత లేని తెల్ల కాలరు వెట్టిగా
చుట్టేసి...
కన్నేసిన వాడిపై మన్నేసినా....
ఇన్నేసి పన్నేసిన పన్నాగాలా....
నెత్తురు బొట్లు బొటబొట కారుస్తూ
కుర్ర శిరస్సులతో అల్లిన ఎర్ర తివాశీ
ఇక్కడ ఓ కుటీర పరిశ్రమ...
పూర్ణ కుంభ తీర్థం పుచ్చేసుకున్న ప్రభువులే
పండుగ ప్రభలు నిండు ప్రలోభాలకు ...
త్వరలోనే అయిదునాళ్ల పని దినాలు
నాలుగు రోజులకు కుదించాలనుకొంటున్నట్లు
కలలకు బంగారు రంగులద్దుతున్నాడు
బలిమిదీరా బుర్రపైన రుద్దడానికి...
ఇంటి వద్దనుండే పని అని
నమ్మబలికినవాడు...
కంటి రెప్పల వెంట్రుకలకే
సుమస్సుకుమారంగా కట్టేస్తున్నాడు
నొక్కుడు పెట్టెని నొప్పులు
తెలియనివ్వకుండా....
పంటి దగ్గరికే కంచం పంపిస్తున్నాడు
కట్టుగొయ్య పక్కనే పచ్చిక పరకలు
పరిచినట్టు...
పనికి పోషకాహార పథకం...
గొంతు ఎండిపోయి కంఠం కణుసు బారక
ముందే లొట్టి నిండా ద్రావణాలు...
కునుకు రానీయని పానీయ సేవనం..
పీటకు జిగుర్రాసినట్టు
అణువైనా కదలనివ్వని వంటిలోని కండరాలు
తిమ్మిరెక్కి చచ్చుబడక పూర్వమే
జిమ్ములో కుమ్ములాటలు....
నిమిలిత నిద్రకు నియమితమైన మంచం....
వేలి ముద్రలతో వేళల నమోదుకి
ముఖ ముద్రలతో పలు వరుస మధ్య నుంచీ
జారిపోయిన నవ్వుల స్మృతులు ...
నఖ ముద్రలతో దుఃఖపు చుక్కల లెక్కలు...
పగలు లేదు... రేయూము లేదు....
పెండ్లాము లేదు.... పిలగాండ్లు లేరు....
నోటి కాడ తేప గొట్టాలు...
చెవుల్లోకి దూర్చిన తీవెలు...
చూపుల చూరున మెరుపుల్లా చురుక్కున
మురిపించే చెరకు పానకపు పూర్ణ పోరాణ
దృశ్యాలు....
తెలుగోడి తెలివి తేటలు మేలు జాతి అశ్వాలు
ఇప్పుడు కలిమి కోటలకు వశ్యాలు....
అధికారికంగా తాళి కట్టేసిన
అరచేతి వైకుంఠ పాళిలో
ఆరు నెలలకో ఆరోహణం....
ఆరోగ్యమే పణంగా...
తరువాత బాసురోత్తములు మోగించే
బాజాలతోటి గజారోహణం...
ఎవరి ఊసుల ఉసురో బెడిసికొడితే
మొలిచిన అడ్డు ఊచలతో కథ ముగించే
అసుర భీభత్స క్షేత్రం...
ఆ తరువాత వైకల్పిత వైపై వైరాగ్యం.......
తొట్ట తొలుత పూలహారాలు మెడలోకి..
తరువాత ఫల హారాలు కడుపులోకి....
ఆ తదుపరి గురు త్వరణపు గుణ కారాలు....
కారాలు నూరేసిన కార్య చాలనాలు...
చివరి చరణానికి భాగ హారాలు.....
ఈర్ష్యలు ఈటెలై పొడిచినప్పుడు కారినవి
ఎర్రటి ఊటలు కావు ఇక్కడ మేట వేసినవి....
మడి కట్టుకొన్న
తోడేళ్ల ఉపవాసాలకు
మేడే మేల్కొలుపులు
తాకట్టు వస్తువులు కావు
తాట తీసే వేట పనిముట్లు!

సైబరు బరువులు...

గుబురుటాకుల మధ్య నుంచీ
కబురు పెట్టినట్టు
గబుక్కున పిలుస్తూనే
గాండ్రించే మృగాధిపత్యాల్నీ....
ఘీంకరించే మదపుటేనుగుల
దంతతొండాల ద్వంద్వ తాండవాల్నీ....
ద్రోహ ద్వారబంధాల నడుమ
దొరవారి వ్యూహాల్నీ చీల్చుకొని
శీఘ్రంగా పూర్తి చేస్తానంటే కూడదిప్పుడు
వెంటాడే వ్యాఘ్రాల కోరలకు చిక్కకుండా
అతి శీఘ్రంగా పని ముగిస్తేనే
గూడు చెదరకుండా
కూడు దొరుకుతుంది..!
నోటితో కాకుండా నొసటితోనే
బుస కొట్టే బాసుల
నీలి బుస్కోట్ల చప్పుడుకి
వణికించే చలి కొట్టాల్లోనూ
గాలి ఘనీభవిస్తుంది
గాజుద్దాల్లోని భయార్ద్ర క్షణాలను
గజ గజ వణికించెయ్యడానికి...
కీ ఇచ్చిన గడియారం ముళ్లు
ముల్లుగర్ర గుచ్చిన గానుగెద్దులు
కనులకు గంతలు కట్టుకొని
కొయ్య గుంజ చుట్టూ తిరుగుతూనే
ఉంటాయి...
గుడి గంటలు మెడలో మోగుతుంటే
మెదడులో మౌన మేఘాలు
పరుగెడుతుంటాయి..
కాళ్ల మీద పడే వేళల్ని
వేళ్ల మీద లెక్కించే బేరాలు...
ఉట్టి దాకా ఎగరనియ్యని
వెట్టికి కూడా వేలం పాటలు....
ఎర్రటి బొట్లు కనిపించకుండా
రక్తంలోని శక్తినంతా తోడేసే
తోడేలు నాలుకల తొండి ప్రణాళికలు....
చిరు ఉపాధి వ్యాధిగ్రస్తులకు
చీకటి ఉపవాస ప్రార్థనలు....
సూర్యుడు చురుక్కుమనే
ముందు నుంచీ
చుక్క పొడిచే వరకూ.....
నడిచే విధులకు తిధులూ, తిరనాళ్లూ
ఉండవు....
వ్యయ భారం మోయలేని
కళేబరాలకు వ్యాయామ నియమాలు...
ధన వ్యామోహంతో
ఉబ్బిపోయిన దేహాలు తగ్గడానికి
ధ్యాన శిక్షణా శిబిరాలు...
ఆరోగ్య భద్రత లేని బర్రె తోక బడుగులకు
మర్రి చెట్ల కింద ఆధ్యాత్మిక బోధనలు...
ఆహార్యోక్తులతో దేహార్తి తీరని
వైరాగ్య భాష్యాలు....
బత్తాయి తొక్కలే భత్యాలు నిర్ణయిస్తూ
మీటలే మీసాలు మెలేస్తున్న చోట
వెంట్రుక ముక్కలే కొండలతో పని
చేయిస్తాయి...
స్వేద మధనం కోసమై
ఆకలి దప్పులు ఎరుగని
దేవతలు అధికారులు
దిద్దలేని తప్పులు చేసే
రాక్షసులు కార్మికులు...
శిలారాధనమే చిల్లర సాధనకు
ఆరోతనమైన చోట
పురాతనమే పూరించలేని
మహోద్యమ శంఖం...
తినడానికి నూకలు లేని
ఘర్మ సిక్తమైన నేలలో
ధర్మ యుక్తమైన
సనాతనమే సరికొత్త శాసనం....
విలుకాడి నైపుణ్యాన్ని కాదని
నిలువు నామాల నమ్మకానికి
నిలువు కాళ్ల జీతం..
కుప్పలు పోసిన కలల కలశాలతో
రెప్పలు వాలిచేసిన ఏకాగ్ర నేత్రాలకు
తీక్షణ వీక్షణాల కూలీ..
ఊడిగం లాంటి బాడుగ ఉద్యోగం
ఎప్పుడు ఊడుతుందో తెలీదు...
ఎవని ఉచిత పథకం
ఓ కించిత్తు కాగితమై ఎగిరి
ఎవని ఉదరం మీద ఎత్తి కొడుతుందో
తెలీదు....
పార్లమెంటు పెరటి వాకిట్లోంచీ
పొర్లాడి పారొచ్చిన దొర్లాటకం
పోరాట వీరుల నుదుట
దిద్దుతున్నది ఎర్రటి తిలకం....!!

– డాక్టర్ సుదేరా
(సిఐటియు అఖిల భారత మహాసభ విశాఖలో జరుగుతున్న సందర్భంగా రాసిన దీర్ఘ కవిత)

ఉద్యమాల సారథి.. చైతన్య వారధి

ప్రజాశక్తి – గ్రేటర్ విశాఖ బ్యూరో

ఈ కొత్త సంవత్సరం శ్రామిక వర్గానికి అత్యంత ఉత్సాహంగా ప్రారంభమైంది. పోరాటాలకు కేంద్రమైన విశాఖలో సిఐటియు 18వ అఖిల భారత మహాసభ జరుగుతుండటంతో కొద్ది రోజులుగా ఇక్కడ పండగ వాతావరణం నెలకొంది. ఈ మహాసభ భవిష్యత్తు కార్మిక ఉద్యమాలకు దిక్సూచిగా నిలువనుందని కార్మిక నేతలు, మేధావులు, ప్రగతిశీలవాదులు భావిస్తున్నారు. ఈ నెల 31న ప్రారంభమైన మహా సభకు నాలుగు రోజుల ముందే ఎయు ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో శ్రామిక ఉత్సవ్ ప్రారంభమై ఈ నెల 2 వరకూ సాగింది. ఇది అందరిలో ఉత్సాహం.. ఉత్తేజం నింపింది. సినీ ప్రముఖులు, జిల్లా ఉన్నతాధికారులు ముఖ్య అతిథులుగా హాజరై శ్రామిక ఉత్సవ్‌కు వన్నె తెచ్చారు.

శ్రామిక ఉత్సవ్‌లో పుస్తక ప్రదర్శన తలపెట్టగా భారీగా పుస్తక ప్రియులు హాజరయ్యారు. సైన్స్, ఫొటో, కార్టూన్, రైల్వే ఎగ్జిబిషన్లు అందరినీ ఆకట్టుకున్నాయి. చైతన్యం నింపాయి. సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. సాహిత్య వేదికపై ఏడు రోజులపాటు పలు అంశాలపై సాహిత్య సదస్సులు జరిగాయి. 28న జరిగిన శ్రమకవనంలో పెద్ద సంఖ్యలో కవులు, రచయితలు, గాయకులు పాల్గొని శ్రమ గొప్పతనాన్ని తెలియజెప్పారు. సినీ నటులు ప్రకాష్‌రాజ్, రోహిణి, మాదాల రవి, బాబ్జి, సత్యారెడ్డి, దర్శకులు రాజమురుగన్, సృజన్, ప్రముఖ కవి, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ ఈ ఉత్సవ్‌కు హాజరై తమ సందేశాలనిచ్చారు. వారి ప్రసంగాలు ఉత్సాహం నింపాయి.

మరోవైపు సిఐటియు అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలంలూ నెల రోజుల పాటు విశాఖలో ప్రచారం హోరెత్తింది. ఆటో, జీపు జాతాలు, పోస్టర్ ఆవిష్కరణలు, ఉచిత వైద్య శిబిరాలు, జోన్ల స్థాయిలో శ్రామిక ఉత్సవాలు, గ్రూపు మీటింగ్‌లు, గేట్ మీటింగ్‌లు జరిపారు. నగరాన్ని జెండాలు, తోరణాలతో కార్మికులు ఎరుపుమయం చేశారు. ఆదివారం జరిగే మహా ప్రదర్శన, బహిరంగ సభకు భారీగా తరలివెళ్లేందుకు సమాయత్తం అయ్యారు.

మహిళా అభ్యున్నతికి మార్గదర్శి సావిత్రిబాయి పూలే

రణస్థలం : మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

ప్రజాశక్తి- రణస్థలం

మహిళా అభ్యున్నతికి మార్గదర్శి సావిత్రిబాయి పూలే అని ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకురాలు, సామాజిక సంస్కర్తగా, కవయిత్రిగా ఆమె తన భర్త జ్యోతిబా పూలేతో కలిసి భారతదేశంలోని మొదటి బాలికల పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించారన్నారు. మహిళలు, అణగారిన వర్గాల విద్యకు ఆమె చేసిన కృషికి గుర్తుగా ఆమె జయంతిని దేశంలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా కూడా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం హైస్కూల్ క్లస్టర్ పరిధిలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు సన్మానించారు. ఎంఇఒ ఎ.త్రినాథరావు, హెచ్‌ఎం రమణయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు.

లావేరు: మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే 195వ జయంతిని హెచ్‌ఎం పసుపుల జగన్నాధరావు అధ్యక్షతన నిర్వహించారు. పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు అరసవెల్లి వరలక్ష్మి, గోగుల ఉషారాణి, సింగంశెట్టి దేవి, జుత్త శ్రీదేవి, జల్లేపల్లి శోభారాణి, సూర సత్యవతిలను పాఠశాల ఉపాధ్యాయులు, రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ అధ్యక్షులు, ఫోర్ట్ జిల్లా చైర్మన్, ఎపి జెఎసి అమరావతి జిల్లా కో-చైర్మన్ పిసిని వసంతరావు, కూన నారాయణబాబు, కోట్ల సూర్యనారాయణ, వంబర సూర్య నాగరాజు, నాగార్జున, బమ్మిడి చిదంబరేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అరసవల్లి : పట్టణంలోని గాంధీ మందిరం స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్తల స్మృతివనంలో సావిత్రిబాయి పూలే జయంతిని విగ్రహ సమర్పకులు డాక్టర్ అరవింద్ మహాలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పూలే దంపతుల విగ్రహాలకు జెమ్స్ మెడికల్ హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ రామారావు, డాక్టర్ పద్మావతి, గాంధీ మందిర్ ప్రతినిధులు సురంగి మోహనరావు, జామి భీమశంకర్, వావిలపల్లి జగన్నాథం నాయుడు, జనవిజ్ఞాన వేదిక ప్రతినిధి చిన్నారావు, బహుజన సంఘాల నాయకులు ఎంవి మల్లేశ్వరరావు, గుత్తు చిన్నారావు,, పద్మావతి,, జగ్గమ్మ తదితరులు నివాళ్లర్పించారు.

అలాగే నగరంలోని ఓ ప్రైవేటు కళ్యాణ మండపంలో దళిత ఆదివాసి బహుజన మైనార్టీ సంఘాల జెఎసి నాయకులు పూలే చిత్రపటానికి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో తైక్వాండో శ్రీను, కంఠ వేణు, రాయి వేణుగోపాల్, ఎం.ఎ.రఫి, మహిబుల్లా ఖాన్, నటుకుల మోహన్, వైశ్యరాజు మోహన్, విజయ్ పాల్గొన్నారు.

ఆమదాలవలస: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్.ఎస్.ఎన్. స్వామి, మహిళా సాధికార విభాగం కన్వీనర్ ఉషాపద్మిని, అష్టలక్ష్మి, డా.ఎస్.సాయికుమార్, డా.బి. శ్రీనివాసరావు, బాలరాజు, జగన్నాథరావు. విద్యార్థులు పాల్గొన్నారు.

పొందూరు: మండలం మలకాం ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని హెచ్‌ఎం గురుగుబెల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనకాపల్లి అప్పన్న, పడాల గవరయ్య, గురుగుబెల్లి మధుబాబు, కృష్ణవేణి పాల్గొన్నారు.

శ్రీకాకుళం సిటీ: సావిత్రిబాయి పూలే జయంతిని స్థానిక ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.వై.పోలి నాయుడు, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజు, జెవివి రాష్ట్ర కన్వీనర్ గొంటి గిరిధర్, అధ్యాపకులు శశి భూషణ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని జాబిలి కల్యాణ మండపంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి సామాజికవేత్త, వ్యాపార వేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు పూలమాలలు వేసి అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు.

కవిటి: ఆధునిక విద్యతోనే స్త్రీకి విముక్తి లభిస్తుందని సావిత్రిబాయి పూలే భావించారని ఎంఇఒలు ధనంజయ్ మజ్జి, సనపల రామకృష్ణ అన్నారు. సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా స్థానిక ఎంఆర్‌సి వద్ద సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కవిటి కళ్యాణి ఆంగ్ల పాఠశాల, బివికె విద్యా సంస్థతో పాటు మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు వరలక్ష్మి, బి.ఉషారాణి, బి.భారతీదేవి, లక్ష్మీబాయి, బి.శ్రీమణి, బి.తేజస్వి, ఎం.గోపి, కె.రంగారావు, శ్రీరామ్మూర్తి బిసాయి తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: మండలంలోని చీపుర్లపాడు పంచాయతీ దుర్గంపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు కమలాభాయిను గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం లక్ష్మణరావు, ఎస్.కరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

నందిగాం : మండలంలోని పెద్దతామరపల్లి మండల ప్రథమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్. హైమావతి ఆధ్వర్యాన సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు.

సంతబొమ్మాళి : మండల కేంద్రంలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఎపి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండలశాఖ ఆధ్వర్యాన మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 11 మంది మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు చిన్నవాడు, అర్జునుడు పాల్గొన్నారు. స్థానిక ప్రధానోపాధ్యాయులు రామారావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గణపతిరావు, జెవివి జిల్లా అధ్యక్షుడు కామేశ్వరరావు హాజరయ్యారు. యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సింహాచలం, మోహనరావు, గౌరవాధ్యక్షుడు ఆనందరావు, కార్యవర్గ సభ్యులు పాపారావు, రమణ, జ్యోతి, పుష్పలత, రాజ్‌కుమార్, భైరాగి, సీతంనాయుడు, గురునాథ్, నారాయణరెడ్డి, ఫాల్గుణ పాల్గొన్నారు.

లావేరు : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న హెచ్‌ఎం తదితరులు

పలాస : భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయ్ పూలేను ఆదర్శంగా తీసుకొవాలని ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, మదర్ థెరీసా పాఠశాల కరస్పాండెంట్ వజ్జ గంగా భవాని అన్నారు. పలాస మదర్ థెరీసా పాఠశాలలో సావిత్రి బాయ్ పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ఆర్.ప్రసాదరావు, జోగా రావు, కూర్మారావు, పిట్ట లక్ష్మణరావు, ఎస్.చిరంజీవి, శశిరేఖ, బేబీ, సావిత్రి, స్రవంతి, జీవరత్నం, కల్పన పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: మండలంలోని కొత్తశాసనంలో హెచ్‌ఎం పైడి గోపాలరావు, ఉపాధ్యాయులు ఎన్.అరుణ జ్యోతిభాయ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు.

కొత్తూరు : స్థానిక ఎంఆర్‌సిలో సావిత్రిభాయ్ పూల జయంతి సందర్భంగా ఉపాధ్యాయులను ఎంఇఒలు సిహెచ్.గోవిందరావు, ఎన్.శ్రీనివాస్‌లు సన్మానించారు.

మెళియాపుట్టి : మెళియాపుట్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిభాయ్ పూలే జయంతి వేడుకలు సందర్భంగా టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ అనపాన రాజశేఖర్‌రెడ్డి ప్రధానోపాధ్యాయులు డి.మహాలక్ష్మి, గణిత ఉపాధ్యాయులు పొన్నాడ భవానీలను సన్మానించారు. కార్యక్రమంలో దుక్క శంకర్‌రెడ్డి, వట్టికూళ్ల చక్రి, గాలి రామకృష్ణ పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఉద్యానవన అధికారి అమరేశ్వరి

మామిడిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి- పొందూరు

ఉద్యానవన రైతులు జీడి, మామిడి పంటల సాగులో సస్యరక్షణ చర్యలను చేపట్టాలని ఉద్యానవన అధికారి టి.అమరేశ్వరి అన్నారు. మండలం నందివాడ, నరసాపురం గ్రామాల్లో శనివారం ఉద్యానవన పంటల సాగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూత, పిందె దశలో పాటించాల్సిన సస్యరక్షణపై రైతులకు వివరించారు. మామిడిలో బోరాన్ లోపం ఉన్న తోటల్లో పూత బాగా వచ్చినా ఫలదీకరణ సరిగా జరగక పోవడం వలన పిందెకట్టు సరిగా ఉండదని, దీనికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులు అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

రథసప్తమి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

అరసవల్లి: రథసప్తమి ఉత్సవాలను విజయవంతం చేయాలని దేశాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని శనివారం శ్రీసూర్యనారాయణ స్వామి దేవాలయం వద్ద ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రారంభించారు. రథసప్తమి ఉత్సవాలు జనవరి 19 నుంచి 25 వరకు నిర్వహించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఈ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు యాత్రికులు తరలి రావాలన్నారు. అలాగే ఈ ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను కూడా ఆవిష్కరించారు. కార్యక్రమంలో చీఫ్ ఫెస్టివల్ అధికారి శోభారాణి, ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ, ఇఒ కెఎన్‌విడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో యువతి మృతి

ప్రజాశక్తి- బూర్జ

రమణమ్మ (ఫైల్)

మండలంలోని అల్లెన గ్రామానికి చెందిన డోల రమణమ్మ (28) అనే యువతి అనారోగ్యంతో మృతి చెందింది. అల్లెన గ్రామానికి చెందిన జనార్ధనరావు, సరస్వతి దంపతులు బతుకుతెరువు కోసం సమీపంలో పాలకొండ పట్టణం వచ్చి టైలరింగ్ పనిచేస్తూ కాలం గడుపుతున్నారు. అయితే తండ్రి కష్టంలో తనవంతు పాలుపంచుకోవడానికి వాలంటీర్‌గా రమణమ్మ ఉద్యోగం చేసింది. అయితే ఆ ఉద్యోగం కూడా పోవడంతో పట్టణంలోని ఒక ప్రైయివేటులో ట్యూటర్‌గా చేరింది. అయితే నాలుగు రోజుల క్రితం అనారోగ్యానికి గురికావడంతో తల్లిదండ్రులు హుటాహుటీన శ్రీకాకుళం పట్టణంలోని ప్రైయివేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అక్కడ వైద్యం పొందుతూ మృతి చెందినట్టు తల్లిదండ్రులు తెలిపారు. ఆడపిల్ల అయినప్పటికీ తనకు అండగా ఉందని, తమను శోకసంద్రంలో ముంచి తాను వెళ్లిపోయిందని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. దీంతో అల్లెన గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

అత్త పెద్దకర్మ రోజునే అల్లుడు మృతి

ప్రజాశక్తి- పొందూరు

షన్ముఖరావు (ఫైల్)

మండలం పిల్లలవలస గ్రామానికి చెందిన గురుగుబెల్లి గోవిందరావు (గోపి) శనివారం తన అత్త యతిరాజుల సన్యాసమ్మ పెద్దకర్మ రోజునే మృతి చెందిన విషాద సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గోవిందరావు అత్త సన్యాసమ్మ పెద్దకర్మను శనివారం ఆమదాలవలస మండలం లొద్దలపేటలో ఆమె స్వగృహంలో జరుగుతుండగా ఆ సమయంలో ఒక్కసారిగా గోవిందరావు హఠాత్తుగా మరణించడంతో మృతదేహాన్ని అక్కడి నుంచి స్వగ్రామం పిల్లలవలస తరలించి దహనసంస్కారాలు నిర్వహించారు. మృతుడు భార్య రూపవతితో కలిసి అత్తవారి ఇంటివద్దనే ఉంటూ దినసరి కూళీలుగా పనిచేస్తున్నారు. అన్ని విధాలుగా ఆదుకునే అత్త చనిపోవడంతో కొద్దిరోజులుగా తీవ్రంగా మానసికంగా క్షోభకు గురై ఒత్తిడికి లోనయ్యారు. పిల్లలవలస సమీపంలో గత ప్రభుత్వం ఇచ్చిన జగనన్న కాలనీలో ఇళ్లు తప్ప మరేవిధమైన ఆధారం లేదు వీరికి. ఈయనకు భార్యతో పాటు 4వ తరగతి చదువుతున్న కొడుకు షణ్ముఖరావు ఉన్నాడు. తల్లి మరిణించిందన్న బాధను మరువకముందే భర్త కూడా ఆకస్మాత్తుగా మరణించడంతో తీవ్ర ఆందోళనకు ఆమె గురైంది. దీంతో ఇరు గ్రామాల్లో విషాదచాయలు అలముకున్నాయి.

ఫ్లెక్సీల ధ్వంసంపై ఫిర్యాదు

ప్రజాశక్తి- బూర్జ

నూతన సంవత్సరం సందర్భంగా జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లా జయరాం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి తాను చేస్తున్న సేవలను ప్రజలు ఆదరణ చూపిస్తున్నారని, దానిని ఓర్వలేని కొందరు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. వైసిపి హయాంలో కూడా బ్యానర్లను చింపివేశారని, ఈ చర్యలకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

అన్నదానానికి రూ.లక్ష అందజేత

ప్రజాశక్తి- అరసవల్లి

ప్రత్యక్షదైవం అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామిని శనివారం కవిరాయని కామేశ్వరరావు, బాలాత్రిపుర సుందరి దంపతులు జ్ఞాపకార్థం కుమారుడు కవిరాయని సూర్యనారాయణ మూర్తి, నీలవేణి దంపతులు నిత్యన్నదాన పథకానికి రూ.లక్ష చెక్కును ఆలయ కార్యనిర్వాహణాధికారి కెఎన్‌విడివి ప్రసాద్‌కు అందజేశారు. అనంతరం వారికి ఆలయ అర్చకులు ఇప్పిలి శంకర శర్మ స్వామి వారి ప్రసాదాలు, చిత్రపటాన్ని ఆలయ అధికారులు అందజేశారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

18 నెలల పాలనలో శ్రీకాకుళం నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. జిల్లా టిడిపి కార్యాలయంలో శనివారం నిర్వహించిన నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు ఇళ్లకు వెళ్లి అందజేస్తున్నట్లు వివరించారు. మత్స్యకార భరోసా విజయ వంతంగా నిర్వహించామన్నారు. మర మగ్గాలకు నెలకు 500 యూనిట్లు, మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తున్నట్లు చెప్పారు. సాగునీరు, తాగునీరు కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరిం చారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు మొదలవలస రమేష్, నాయకులు పిఎంజె బాబు, పాండ్రంకి శంకర్ పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రీ సర్వే

లావేరు: భూసమస్యలు పరిష్కరానికే ప్రభుత్వం రీసర్వే ప్రారంభించిందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ గురుగుబిల్లి ఈశ్వర శ్రీనివాసరావు అన్నారు. శనివారం బుడుమూరులో రీసర్వే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటినుంచో ఉన్న కొన్ని భూసమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. సర్వే బృందాలు గ్రామాల్లోని రైతుల భూములను ప్రతి సర్వే నెంబర్‌లోని భూమిని సర్వే చేయడం జరుగుతుందన్నారు. రీసర్వే జరిగిన ప్రతి భూమి పట్టదారు పాస్ పుస్తకాలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రీసర్వే డిటి రాపర్తి అప్పలరాజు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు ఇజ్జు బాబూరావు, సర్పంచ్ పిల్లా రాము, చిక్కాల ఎల్లన్నదొర, రౌతు తాతారావు, పండి గోపాలరావు, పెదనాయిన చిట్టిబాబు, శ్రీరాములు నాయుడు, నెల్లి లక్ష్మునాయుడు, రైతులు పాల్గొన్నారు.

రైతులపై బాబుకు ఆకస్మిక వాత్సల్యం అందుకేనా?

వీక్షణం

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

గత వైసిపి ప్రభుత్వం చేపట్టిన భూ సమగ్ర సర్వేలో చోటుచేసుకున్న తప్పిదాలతో రైతులు అవస్థలు పడుతున్నా ఏడాదిన్నర కాలంగా వాటిని పట్టించుకోని టిడిపి కూటమి ప్రభుత్వానికి ఆకస్మికంగా రైతులపై వాత్సల్యం పుట్టుకొచ్చింది. సర్వే పూర్తయిన మేరకు రైతుల భూములకు సంబంధించి రాజముద్రతో పాస్ పుస్తకాలను ముద్రించి వాటిని పంపిణీ చేసే పని ఇటీవల మొదలు పెట్టింది. భూ సమస్యలపై ఇటీవల కాలంలో ప్రభుత్వం పలు నిర్ణయాలు తీసుకోవడం, రెవెన్యూ యంత్రాంగాన్ని కదిలించడం చూస్తున్నాం. కొత్త సంవత్సర కానుకగా 22ఎ జాబితాలో ఉన్న కొన్ని రకాల భూములను తొలగిస్తూ రెవెన్యూ మంత్రి అనగాని సత్యనారయణ సంతకం చేయడంతో పాటు పలు మార్గదర్శకాలనూ వెలువరించారు. ప్రయివేట్ పట్టా భూములకు ఎవరు దరఖాస్తు చేసుకున్నా అధికారులు సుమోటోగా స్వీకరించాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. భూ యజమానులు ఎనిమిది రకాల పత్రాల్లో ఏవి చూపినా తొలగించాలని సూచించింది. 22ఎ భూములపై ఇప్పటివరకు జెసికి ఉన్న అధికారాన్ని ఆర్‌డిఒలు, తహశీల్దార్లకు అప్పగించింది. ప్రభుత్వ నిర్ణయంపై రైతులు, భూ యజమానులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఏడాదిన్నరగా కార్యాలయాలు, గ్రీవెన్స్ చుట్టూ రైతులు తిరుగుతున్నా పట్టించుకోని ప్రభుత్వం ఒక్కసారిగా భూ సమస్యలపై దృష్టి సారించడమేమిటా అని రైతులు అనుకుంటున్నారు. రైతుల సమస్యల పరిష్కారంలో కొంత కార్పొరేట్ల మేలు దాగుందన్న ప్రచారమూ మరో వైపు సాగుతోంది. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చంద్రబాబు పరిశ్రమలు, పెట్టుబడులు అంటూ ఒకటే పల్లవి అందుకున్నారు. దాదాపు ప్రతి కేబినెట్ సమావేశంలోనూ పరిశ్రమలకు భూములు కేటాయించడమే పనిగా పెట్టుకున్నారు. ఇటు జిల్లాలోనూ మందస కార్గో ఎయిర్‌పోర్టుకు, సరుబుజ్జిలి థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకూ భూములు సేకరించాల్సిన అవసరం ఏర్పడింది.

ఒకరి భూమి వేరొకరి పేరు మీద నమోదు కావడం, సర్వే నంబర్లు వేరే వ్యక్తుల పేరు ఉండటం తదితర సమస్యలతో భూసేకరణకు వెళ్తున్న అధికారులకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. గతంలో రైతులు ప్రమేయం లేకుండానే వారి దగ్గర ఉన్న రికార్డులతో పని చక్కబెట్టడం చూశాం. ఉదాహరణకు రైతుల అవసరం లేకుండానే మూలపేట పోర్టు భూములను సర్వే చేసి పని ముగించిన అధికారులకు ఇప్పుడు అలా సాధ్యపడటం లేదు. భూ సమస్యలను సరి చేయడానికి రైతులకు సంబంధించిన ఆధారాలను సేకరించాల్సిన అవసరం ఏర్పడింది. మందస కార్గో ఎయిర్‌పోర్టుకు సంబంధించి వజ్రపుకొత్తూరు మండలం గుణుపల్లి గ్రామంలో భూ సమస్యలను పరిష్కరించడానికి అధికారులు ఏకంగా ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేయడం చూశాం. అప్పటివరకు భూ సమస్యలను పరిష్కరించడానికి కార్యాలయాల చుట్టూ తిప్పించుకున్న అధికారులు వారి నుంచి ఫిర్యాదులను స్వీకరించి భూముల సర్వే నంబర్లను సర్వే దిద్దే ప్రయత్నం చేశారు. భూ సమగ్ర సర్వే పాపాలు ఒక ప్రాంతానికే పరిమితం కాకపోవడం, భూ సేకరణకు అదే అడ్డంకిగా మారడంతో ప్రభుత్వమే రంగంలోకి దిగిందన్న చర్చ నడుస్తోంది. భూముల సర్వే నంబర్లు సరిగా లేకుంటే పరిహారం చెల్లింపుల్లో తీవ్ర సమస్యలు తలెత్తే అవకాశాలూ లేకపోలేదు. ఒక రైతు నుంచి భూమి తీసుకుని వేరే రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తే లేనిపోని లిటిగేషన్లు తప్పవని గుర్తించిన నేపథ్యంలోనే ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారంపై దృష్టి సారించిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పారిశ్రామిక వేత్తలకు, కార్పొరేట్లకు కట్టబెట్టే భూములకు ఎటువంటి లిటిగేటషన్లు లేకుండా చూసుకునే క్రమంలోనే ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి

భూ సమస్యలపై ఇప్పటివరకు అవస్థలు పడిన రైతులకు రాబోవు రోజుల్లో మరికొన్ని కొత్త ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలూ లేకపోలేదు. రైతులకు భూ సమస్య తీరినా ఆ భూమి కోసం ప్రభుత్వం నుంచి ఒత్తిళ్లు ఎదురుకానున్నాయి. మందస కార్గో ఎయిర్‌పోర్టు, సరుబుజ్జిలి పవర్‌ప్లాంట్ ప్రతిపాదనలు ఉన్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే ప్రభుత్వం డ్రోన్ సర్వేలు చేపట్టింది. దీనిపై ప్రభావిత గ్రామాల్లో ఇప్పటికే రైతులు రోడ్డెక్కిన పరిస్థితిని చూశాం. ఇప్పటివరకు భూ సమస్యలతో సతమతమైన రైతులు రాబోవు రోజుల్లో తమ భూములను రక్షించుకోవడానికి పోరాటం చేయాల్సిన పరిస్థితులు ఉత్పన్నం కానున్నాయి.

లైబ్రరీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్

సాంకేతిక విద్యే ధ్యేయం

ప్రజాశక్తి- శ్రీకాకుళం రూరల్

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. మండలం సింగుపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం పిఎం సమగ్రశిక్ష ద్వారా నెలకొల్పిన డిజిటల్ లైబ్రరీ రూమ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంకేతిక విద్యను అందించేందుకు డిజిటల్ లైబ్రరీ ఉపయుక్తంగా ఉంటుందని, కేంద్ర ప్రభుత్వం సహకారంతో, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషితో ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక లైబ్రరీలను ఏర్పాటు చేసి విద్యార్థుల్లో సాంకేతిక విద్యను అందిపుచ్చుకునే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆదిత్యనాయుడు, పంగ సత్యనారాయణ, సమగ్ర శిక్ష ఎపిసి పి.వేణుగోపాలరావు, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న రాజశేఖర్ తదితరులు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఆమదాలవలస: పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిర్మూలనపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో గోల్డెన్ యూత్ దూసి ఆర్‌ఎస్ ఆధ్వర్యంలో దూసిపేట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ చిన్నవయసులోనే పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తే భవిష్యత్ సమాజంలో మార్పు సాధ్యమవు తుందన్నారు. ప్లాస్టిక్ వలన కలిగే దుష్ప్రభావాలను గుర్తించి వాటిని నివారించడంలో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమానికి నగదు సహకారాన్ని బొడ్డేపల్లి శ్రీనివాస్ (పూర్వ విద్యార్థి మాజీ ఎయిర్ ఫోర్స్) అందించగా నోట్‌బుక్స్, పెన్సిళ్లు, పెన్నులను పుణ్యవతి మిశ్రా అందజేశారు. కార్యక్రమంలోగోల్డెన్ యూత్ సభ్యులు నారు రామకృష్ణ, అంపోలు రాజగోపాల్, కూటికుప్పల ధనుంజయరావు, చిగురుపల్లి నారాయణస్వామి పాల్గొన్నారు.

'వన్ దన్ వికాస' కేంద్రాలు సందర్శన

మందస: గిరిజన ప్రాంతాల్లో పండిన పంటలను దళారీలకు, మధ్యవర్తులకు తక్కువ ధరలకు అమ్ముకోకుండా ప్రాసెసింగ్ చేసుకోవడానికి అవసరమైన మిషనరీలను సరఫరా చేసి వేల్యూ ఎడిషన్ చేయించి తద్వారా లబ్ధిపొంది గిట్టుబాటు ధరలకు అమ్ముకునే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన వన్ దన్ వికాస కేంద్రాలు సక్రమంగా నడిపించాలని వెలుగు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు సభ్యులకు సూచించారు. మండల పరిధిలోని కుసుమల, కొండలోగాం, విడివికెలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన రైతులు పండించిన చిరుధాన్యాలను సేకరించి ప్రాసెసింగ్ చేసి మంచి ప్యాకింగ్‌తో మార్కెట్‌కు అందించాలన్నారు. జీడి పండిస్తున్న రైతులు తక్కువ ధరకు అమ్ముకోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన మిషనరీలను వినియోగించుకొని బ్రాయిలింగ్, కటింగ్ చేసుకుని గిట్టుబాటు ధర పొందవచ్చున్నారు. విడివికె ప్రతినిధులు, గ్రామ సంఘం అధ్యక్షులు పద్మావతి, క్లస్టర్ కో-ఆర్డినేటర్ స్వామినాయుడు, విఒఎలు జగబంధు, ఆనంద్ పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

సన్మానిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

ప్రజాశక్తి- కవిటి

ఆధునిక మహిళ దేశ చరిత్రనే మార్చగలదని జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవిబాబు, ఎంపిపి కడియాల పద్మా ప్రకాష్ అన్నారు. ఎపిటిఎఫ్-257 ఆధ్వర్యాన మండలంలోని బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సావిత్రిభాయి పూలే జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ ఉపాధ్యాయులు బల్లెడ లక్ష్మణమూర్తి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది మహిళా ఉపాధ్యాయులు, ఎంపిపి కడియాల పద్మను ఘనంగా సన్మానించారు. అనంతరం డిఇఒ రవిబాబు, ఎంపిపి పద్మాప్రకాష్ మాట్లాడుతూ ఆధునిక విద్యతోనే స్త్రీకి విముక్తి లభిస్తుందని సావిత్రిబాయి పూలే భావించారని అన్నారు. తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి 1848లో పూణేలో మొదటి బాలికల పాఠశాల నెలకొల్పి స్త్రీ విద్యకు పునాది వేసిన మహనీయురాలని కొనియాడారు. దేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పేరుగాంచి కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రులు, అస్పృశ్యులు, మహిళల హక్కుల కోసం పోరాడిన దీశాలని శ్లాఘించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఇఒ పి విలియం, ఎంఇఒ ధనుంజయ మజ్జి, సనపల రామకృష, ఎపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాను మూర్తి, రాష్ట్ర కార్యదర్శి డి.సరస్వతి, జిల్లా అధ్యక్షులు ఎం.మదన్ మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వి. అనిల్‌కుమార్, జిల్లా కార్యదర్శులు చాణిక్య, రాజేష్, భీమారావు, మండలశాఖ కార్యదర్శి గార రాంబాబు, అధ్యక్షుడు గుడియా వంశీకృష్ణ, గౌరవాధ్యక్షులు రుంకు కృష్ణారావు, రాష్ట్ర కన్వీనర్ బల్ల సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ దశ కీలకం

ప్రజాశక్తి- పలాస

ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాల విద్యార్థులు చదువుతో పాటు సేవా భావాన్ని కలిగి ఉండాలని, భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే ఇంటర్, డిగ్రీ దశే కీలకమని తహశీల్దార్ టి.కళ్యాణ చక్రవర్తి, ఎఒ పోలారావు అన్నారు. మండలంలోని సున్నాడలో ఉన్న డిగ్రీ కళాశాల ఆధ్వర్యాన శనివారం నిర్వహించిన రెండో రోజు ఎన్‌ఎస్-ఎస్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రెవెన్యూ విధులు, వ్యవసా యంపై అవగాహన పెంచుకోవాలన్నారు. సేంద్రీయ వ్యవసాయం చేయడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం లభ్యమవుతుందన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి మద్యం మత్తు పానీయాలను అలవాటు చేసుకోవద్దు అని హితవు పలికారు. టిడిపి నాయకులు కుమ్మరి సింహాద్రి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పి.మధు, అధ్యాపకులు కోదండరావు, పిటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పలాస : మాట్లాడుతున్న తహశీల్దార్ కళ్యాణచక్రవర్తి

నరసన్నపేట : ఎల్‌విఆర్ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యాన జాతీయ సేవా పథకం ప్రత్యేక సేవా శిబిరం సత్యవరంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపిపి ఆరంగి మురళి పాల్గొన్నారు. కార్యక్రమంలో జెడ్‌పి హైస్కూల్ హెచ్‌ఎం వకుళ రత్నమాల, ప్రిన్సిపాల్ ఎం.ప్రసాదరావు, కళాశాల డైరెక్టర్ జగన్నాథరావు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి.మోహనరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

'ఉపాధి' కూలీల సంఖ్య పెంచాలి

ప్రజాశక్తి- కంచిలి

మండలంలో ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలని పీడీ భావన లవరాజు ఆదేశించారు. మండల కేంద్రంలోని ఉపాధి కార్యాలయాన్ని సందర్శించి సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజు వారి కూలీల సంఖ్య పెంచాలన్నారు. లక్ష్యం ప్రాప్తికి నీటి కుంటలు ప్రగతి సాధించాలన్నారు. మెటీరియల్ ఖర్చు లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో పలాస క్లస్టర్ ఎపిడి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఒ వి.తిరుమలరావు, డిప్యూటీ ఎంపిడిఒలు వీరభద్రస్వామి, లక్షణమూర్తి, ఎపిఒ జి.ధనుంజయ పాల్గొన్నారు.

కేంద్రమంత్రికి జ్ఞాపికను అందజేస్తున్న కన్‌స్ట్రక్షన్స్ ప్రతినిధులు

నిబద్ధతకు చిరునామా 'హారికా కన్‌స్ట్రక్షన్స్'

కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం సిటీ: కన్‌స్ట్రక్షన్స్ రంగంలో నీతి, నిజాయితీ, నిబద్ధతకు చిరునామా 'హారికా కన్‌స్ట్రక్షన్స్' నిలుస్తుందని కేంద్ర పౌరవిమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. స్థానిక కేంద్రమంత్రి నివాస గృహంలో హారికా కన్‌స్ట్రక్షన్స్ అండ్ కన్సల్టెన్స్, హారికా రీడింగ్ హాల్ సంవత్సరిక కేలండర్‌ను, హారికా కన్‌స్ట్రక్షన్స్ అధినేత హారికాప్రసాద్, హారికా రీడింగ్ హాల్ అధినేత డా.హారిక, నీహార్‌లతో కలిసి శనివారం ఆవిష్కరించి మాట్లాడుతూ నగరానికి కొత్తకొత్త హంగులను, రూపు రేఖలను, కన్‌స్ట్రక్షన్స్ రంగంలో నూతన అధ్యయనాలను పరిచయం చేసిన సంస్థ హారికా కన్‌స్టక్షన్స్ అండ్ కన్సల్టెన్స్ అని అన్నారు. అలాగే నిరుద్యోగులకు, యువతకు, విద్యార్థులకు, గ్రూప్స్‌కు సిద్ధమవుతున్న ప్రతి విద్యార్థికీ, ఉన్నత స్థానంలో నిలబడడంలో భాగమై, ఇప్పటికీ ఎంతోమంది విద్యార్థులను, ప్రభుత్వ కొలు వులతో పాటు, ప్రైవైట్ రంగంలో సుస్థిర స్థానం సంపాదించుకోవటంలో హారిక రీడింగ్ హాల్ ఎంతో ఉపయోగ పడిందని, ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తూ, విద్యాదానం చేస్తున్న డా.హారికాకు ప్రత్యేక ధన్యవాదాలన్నారు. కార్యక్రమంలో హారికా కన్‌స్ట్రక్షన్స్ అండ్ కన్సల్టెన్స్, హారిక రీడింగ్ హాల్ అధినేతలు, ఇంజినీర్ సాగర్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

కవిటి: మండలంలోని బొరివంక సబ్‌స్టేషన్ పరిధిలోని 11కెవి ఫీడర్‌లో ఆర్‌డిఎస్‌ఎస్ పనులు నిమిత్తం ఆదివారం ఉదయం 9 గంటల మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఇఇ జి.యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. బొరివంక, బెజ్జిపుట్టుగ, దూగానపుట్టుగ, బొగిడియాపుట్టుగ, మునిపుట్టుగ, తుంగానపుట్టుగ, బంజుపుట్టుగ, పెట్టవీది, కొరికానపుట్టుగ, ఆనింగిపుట్టుగ గ్రామాలకు వ్యవసాయ సర్వీసులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.